

జిల్లాలో 77.8 మి.మీ. వర్షపాతం నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్, మే 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం 8.30 గంటల వరకు 77.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొత్తగూడలో 11.2, గంగారంలో 3.4, బయ్యారంలో 2.2, గార్లలో 4.0, డోర్నకల్‌లో 9.2, కురవిలో 0.6, మహబూబాబాద్‌లో 2.2, గూడూరులో 9.0, కేసముద్రంలో 6.2, నెల్లికుదురులో 7.2, నర్సింహులపేటలో 8.4, చిన్నగూడూరులో 6.4, దంతాలపల్లిలో 7.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, జిల్లాలో సగటున 4.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

విప్లవాగ్నిని రగిలించిన నేల

ఓరుగల్లు... కేవలం చారిత్రక ప్రాంతమే కాదు, విప్లవాగ్నిని రగిలించిన నేల. ఎందరో యువకిశోరాలను పోరుబిడ్డలుగా తీర్చిదిద్దిన రణస్థలి. భూమి కోసం, భుక్తి కోసం పీడన నుంచి విముక్తి కోసం దశాబ్దాల క్రితమే ఓరుగల్లు నుంచి ఎందరో యువకులు పోరుబాట పట్టారు. ఉజ్వలమైన భవిష్యత్తును వదులుకొని, ప్రజల కోసం, సమ సమాజం కోసం ఆయుధాలు ధరించి ప్రాణాలను ఫణంగా పెట్టారు. ఎన్‌కౌంటర్లలో అసువులుబాసి 'అమరత్వం రమణీయమైనది' అని చాటారు. అబూజ్‌మడ్‌లో మావోయిస్టు పార్టీ చీఫ్ నంబాల కేశవరావు అమరుడైన నేపథ్యంలో.. ఓరుగల్లు పోరుచరిత్ర మరోసారి తెరపైకి వచ్చింది. మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహించిన వారిలో సింహభాగం వరంగల్‌లోనే పోరుపాఠాలు నేర్చుకున్నారు. కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తి, గణపతి వంటి విప్లవ నేతలచే తుపాకీ తూటాతోనే రాజ్యాధికారం అని పోరుగల్లు పలికించింది. నంబాల కేశవరావుతో పాటు చెరుకూరి రాజ్‌కుమార్, క్రాంతి రణదేవ్, పులి అంజయ్య లాంటి వందలాది మంది విద్యార్థులను అజ్ఞాత బాట పట్టించింది. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇంజనీరింగ్ విద్యాసంస్థగా పేరుగాంచిన వరంగల్ ఆర్‌ఈసీ (నేడు నిట్) 50 ఏళ్ల క్రితమే విప్లవవీరులకు నిలయంగా విలసిల్లింది. కేశవరావుతో పాటు అనేకమంది యోధులు ఇక్కడే రూపుదిద్దుకొని అడవుల బాట పట్టారు. మరోవైపు కేయూసీ, కేఎంసీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాంస్థలు సైతం ఆనాడు పోరుబిడ్డలకు జన్మనిచ్చాయి. అప్పటి పీపుల్స్‌వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీపైన వరంగల్‌ది చెరగని సంతకమే కాదు, త్యాగాలకు కొండగుర్తు కూడా.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్





- సెయింట్ గాబ్రియేల్స్‌లో హిందీ పండిట్‌గా పనిచేసిన కొండపల్లి సీతారామయ్య
- వరంగల్‌లో పని చేస్తున్న కాలంలోనే పీపుల్స్‌వార్ ఏర్పాటు
- బీఎడ్ చదువుతున్న క్రమంలోనే నక్సలిజంలోకి గణపతి
- ఆర్‌ఈసీలో ఎంటెక్ మధ్యలో వదిలేసి గన్ పట్టిన నంబాల కేశవరావు
- రాష్ట్ర సారథులు యాప నారాయణ, బడే చొక్కారావు ఓరుగల్లు బిడ్డలే
- ఆర్‌ఈసీ, కేయూసీ, కేఎంసీ, సీకేఎంల నుంచి విప్లవ నేతల ప్రస్థానం
- చెరుకూరి రాజ్‌కుమార్, పులి అంజయ్య, డాక్టర్ ప్రసాద్, క్రాంతి రణదేవ్.. ఇంకా ఎందరో

6

మావోయిస్టు దళపతులు విప్లవ పాఠాలు నేర్చుకున్నది ఓరుగల్లులోనే..

భక్తజన హోరు.. త్రివేణి సంగమం



గోదావరిలో దీపాలు వెలిగిస్తున్న యువతులు

- పదో రోజు 2 లక్షలకుపైగా భక్తులు హాజరు
- దర్శనానికి ఇబ్బందులతో వెనుదిరుగుతున్న భక్తజనం
- పార్కింగ్ స్థలాలు దూరంతో వాహనదారుల ఇక్కట్లు
- ఆది, సోమవారాల్లో అధికంగా భక్తులు వచ్చే చాన్స్
- విస్తృత ఏర్పాట్లకు అధికారులు నిమగ్నం
- నేడు కాళేశ్వరానికి గవర్నర్ దంపతుల రాక

వివరాలు 6వ పేజీలో...



త్రివేణి సంగమంలో భక్తుల పుణ్య స్నానాలు

నేడు గ్రామపాలన అధికారుల నియామక పరీక్ష

- జిల్లాలో హాజరుకానున్న 152 మంది అభ్యర్థులు
- ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష

మహబూబాబాద్ టౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామ పాలన అధికారి (జీపీవో) నియామక పరీక్ష నిర్వహణకు మానుకోటలో శనివారం ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం జీపీవోల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించగా.. మహ బూబాబాద్ జిల్లాలో 152మంది దరఖాస్తులు చేసుకు న్నారు. వారంతా జీపీవో నియాక పరీక్ష రాసేందుకు మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ నెల 25న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్ష సమయా నికి కంటే గంట ముందు నుంచే పరీక్ష కేంద్రం లోనికి అనుమతించనున్నారు. పరీక్ష కేంద్రం లోకి ఎవరికి కూడా మొబైల్ ఫోన్‌లకు అనుమతి లేదు. ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేశాక పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు.



మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించే గ్రామ పాలన అధికారుల నియామక పరీక్ష ఏర్పాట్లను కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. సీటింగ్ అమరికను పరిశీలించారు. విద్యుత్, తాగునీటి సరఫరా, తదితర మౌళిక వసతులు కల్పించాలన్నారు. పక్కగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, టౌన్ సీఐ రవీందర్, వినోద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు మార్గనిర్దేశకులు గురువులే

- జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపాలి
- స్కూళ్ల నిర్వహణలో హెచ్‌ఎంల పాత్ర కీలకం
- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 24 (ఆంధ్రజ్యోతి) : పిల్లలను తల్లిదండ్రులు కనిపెంచితే.. వారికి విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేది గురువులేనని మహ బూబాబాద్ భూక్య మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ఏకశిల ఏంజిల్స్ హైస్కూల్‌లో శనివారం ఐదో రోజు ప్రధానోపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులను సమన్వయ పరుస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యన భ్యసిస్తున్న విద్యార్థులు ఆర్థికంగా వెనకబడిన పిల్లలేనని, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో స్థిరపడేలా దారిచూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపేది విద్యఒక్కటే నన్నారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుం టుందని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఆధునిక ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతను తెలు సుకుంటూ ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థిగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. చదువ ుకు పేదరికం అడ్డుకాదని, చదువుతోనే పేదరికం రూపు మాపవచ్చనే సందేశాన్ని తల్లిదండ్రులకు కల్పించాలన్నారు. గిరిజన జిల్లా మానుకోటను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపాలని పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక ఫలితాల్లో మానుకోట జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడానికి కృషిచేసిన జిల్లా విద్యాశాధికారితో పాటు విద్యాశాఖాధి కారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు ఆయా సబ్జెక్టులు బోధించే ఉపా ధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వహిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. త్వరలోనే ఎస్సెస్సీ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన మానుకోట అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే మురళీ నాయక్, డీఈవో రవీందర్‌రెడ్డిని ఎంఈవోలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజమాలతో సన్మానించారు. అనంత నం ఎంఈవోలు, సెక్టోరియల్ అధికారులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏసీజీఈ మందుల శ్రీరాములు, కో-ఆర్డినేటర్లు ఆజాద్ చంద్రశే ఖర్, పూర్ణచం దర్, సంతోష్, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, మహంకాళి బుచ్చయ్య, బాలాజీ, లచ్చిరాం, ఆర్పీలు పాల్గొన్నారు.



శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న మురళీనాయక్

భావితరాలకు వ్యవసాయమే శ్రీరామరక్ష

మహబూబాబాద్ అగ్రికల్చర్, (ఆంధ్రజ్యో తి): భవిష్యత్ కాలంలోరాబోయే భావితరా లకు వ్యవసాయమే శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూ బాబాద్ రైతు వేదికలో జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పచ్చి రొట్ట ఎరువులు వాడడం వల్ల భూమి సారవంతంగా మారు తుందని, పంటల దిగుబడి అధికంగా వస్తుందని, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించాలని అన్నారు. సమా వేశంలో జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల, ఉద్యాన వన శాఖ అధికారి మరియన్న, మహబూబాబాద్ ఏడీఏ ఎ.శ్రీనివాసరావు, వివిధ మండలాల వ్యవసాయాధికారులు ఎన్.తిరుపతిరెడ్డి, వెంకన్న, అబ్దుల్ మాలిక్, యాస్మిన్, ఏఈవోలు, ఏవో టెక్నికల్ రాజు పాల్గొన్నారు.

దేశం కోసం పోరాడాలి : బీజేపీ

తొర్రూరు, మే 24 (ఆంధ్రజ్యోతి) : దేశం కోసం ప్రతీ ఒక్కరు పోరాటం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. శనివారం సాయంత్రం తొర్రూరు పట్టణంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సైనికులకు అభినందనలు తెలుపుతూ నిర్వహించిన తిరంగ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మొదట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ దేశం కోసం యువత పోరాటం చేసేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు. దేశ భక్తి గల ప్రతీ ఒక్కరు పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనికులు పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పారని, ప్రధాని మోదీ దేశ ప్రజలను కాపాడడం కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని కొనియాడారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు గట్టి దెబ్బతగిలిందని, మరోసారి మన దేశంవైపు కన్నెత్తి చూడకుండా వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.రాంబాబు, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, ఝాన్సీ, కొలుపుల శంకర్ తదితరులు ఉన్నారు.



తొర్రూరులో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

'భ్రూణహత్యలు నివారించాలి'

మహబూబాబాద్ క్రైం, మే 24 (ఆంధ్రజ్యోతి): భ్రూణ హత్యలు నివారణ ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ, మెడికల్ కర్మినేషన్ ప్రెగ్నెన్సీ పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జనాభాలో మహిళా నిష్పత్తి తక్కువగా ఉన్నదని అబార్షన్ రేట్ ఎక్కువగా ఉన్నదని ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలల్లో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఏ హాస్పటల్‌లోనైనా అబార్షన్ జరిగినట్లు తెలిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి ఎంటిపి యాక్టు ప్రకారం బాధితులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, నగేష్, మీనాక్షి, నాగవాణి, వాహిణి, రమేష్, వెంకటేష్, రాజు, రామకృష్ణ, అరుణ్, మనోహర్, అనీల్ పాల్గొన్నారు.

రైళ్ల రద్దు, దారి మళ్లింపుతో ఆర్టీసీకి రద్దీ

మహబూబాబాద్ టౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ వద్ద మూడో రైల్వేలైను పనుల నేపథ్యంలో పలు రైళ్ల రద్దు, దారి మళ్లింపు, హాల్టింగ్ రద్దు కావడంతో ఆర్టీసీ బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసి పోతున్నాయి. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అవకాశం కల్పించడంతో వారు ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించడంతో బస్సులో రద్దీ పెరిగింది. ప్రస్తుతం వేసవి సెలవుల్లో విద్యార్థులు బంధువుల ఇళ్లకు వెళ్లడం, భూపాలపల్లి జయశంకర్ జిల్లా కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు జరుగుతున్న దరిమిలా ఈ ప్రాంతం నుంచి అనేక మంది ఆర్టీసీ బస్సుల్లో పుష్కరాలకు వెళ్తున్నారు. తాజాగా మూడో రైల్వేలైను పనుల నేపథ్యంలో ఈ మార్గం గుండా నడిచే పలు రైళ్ల రద్దు కావడంతో ఇక్కడ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే వారు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. దీంతో మానుకోట ఆర్టీసీ బస్టాండ్ శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయాణికులతో కిక్కిరిసి పోయిం ది. ఏరూట్లో వెళ్లే బస్సు వచ్చినా.. అది ప్రయా ణికులతో నిండిపోవడం కన్పించింది. మరిన్ని బస్సు సర్వీసులను నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

భక్తజన హోరు..

- పదో రోజు 2 లక్షలకు పైగా భక్తులు హాజరు
- దర్శనానికి ఇబ్బందులతో వెనుదిరుగుతున్న భక్తజనం
- నేడు కాళేశ్వరానికి గవర్నర్ దంపతుల రాక

త్రివేణి సంగమం



శత చండీయాగం చేస్తున్న భక్తులు, వేద పండితులు

కాళేశ్వరం, మే 25 (ఆంధ్రజ్యోతి): సరస్వతి పుష్కర సంబురం జోరుగా సాగుతోంది. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న అశేష భక్తజనం కాళేశ్వర క్షేత్రానికి పోటెత్తుతున్నారు. శనివారం పదో రోజు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2 లక్షల పైచిలుకు భక్తులు కాళేశ్వరంలో పుష్కర స్నానాలు ఆచరించి ముక్తీశ్వరుడి కృపకు పాత్రులయ్యారు. భక్తులు రద్దీ అధికమై దర్శనానికి గంటలకొద్దీ సమయం పడడంతో క్యూలో వేచి ఉండలేని భక్తులు కొంత మంది పుష్కర స్నానాలతో సరిపెట్టుకొని వెనుదిరిగి వెళ్లారు. ట్రాఫిక్‌కు ఆంక్షలు విధించడంతో రాకపోకలకు ఇక్కట్లు లేకుండా సజావుగా సాగింది. కాగా, పార్కింగ్ స్థలాలు దూరంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలువురు ప్రముఖుల కాళేశ్వర క్షేత్రాన్ని సందర్శించి పుష్కర స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆది, సోమ రెండు రోజులతో పుష్కరాలు ముగియనుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే చాన్స్ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండడానికి ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

కిక్కిరిసిన ఆలయం..

కాళేశ్వరాలయానికి ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. శనివారం సుమారు 2 లక్షలకు పైగా భక్తజనం పుష్కర స్నానాలాచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. అయితే, ఆలయంలో ఎవరి ఇష్టారాజ్యం వారిదే అనే చందంగా మారింది. పోలీసులు, దేవాదాయశాఖ సిబ్బంది తమకు అనుకూలమైన వ్యక్తులు, బంధువులను పెద్ద సంఖ్యలో నేరుగా దర్శనానికి అనుమతించారు. దీంతో లైన్‌లో ఉన్న భక్తులు ఆగ్రహం వ్యక్తం చేసి వాగ్వాదానికి దిగారు. అయినా వారితీరు మారకుండా వ్యవహరించారు. మరోవైపు భక్తులు రద్దీ అధికమై దర్శనానికి గంటలకొద్దీ సమయం పట్టడంతో కొంత మంది భక్తులు వెళ్లి పోయారు.



నదికి నమస్కారం చేస్తున్న యువతులు

లడ్డూ, పులిహోర కౌంటర్ల సిబ్బంది దురుసు ప్రవర్తన ?

దర్శనం అనంతరం స్వామివారి లడ్డూ, పులిహోర తీసుకునేందుకు వెళ్లే కొంతమంది భక్తులపై సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని భక్తులు మండిపడ్డారు. శనివారం లడ్డూ, పులిహోర కౌంటర్ల వద్ద భక్తులు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్లు తీసుకున్న తర్వాత ప్రసాదం ఇవ్వకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని భక్తులు మండిపడ్డారు. మరోవైపు పలుకుబడి కలిగిన వ్యక్తులు ఎలాంటి టికెట్ల లేకుండా తోచినన్ని ప్రసాదాలు పట్టుకెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

సరస్వతి పుష్కరాల్లో కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే తమ మార్క్‌ను చాటుకుంటున్నారు. ఏర్పాట్లు, సౌకర్యాలపై అధికారులతో ఎప్పటికప్పుడు సిబ్బందిని అలర్ట్ చేస్తున్నారు. శనివారం పుష్కర పరిసరాలను పరిశీలించి సమస్యలను గుర్తిస్తూ పరిష్కార మార్గాలు చూపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఎస్పీ ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి. అయితే, పార్కింగ్ ప్రదేశాలు సుదూరంగా ఉండడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఇక పుష్కరాలకు ఇంకా రెండు రోజులే సమయం ఉండడంతో ఆది, సోమవారం అధికంగా భక్తులు వస్తారని భావించిన కలెక్టర్, ఎస్పీ.. అందుకు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

గోదావరి నది వద్ద పుష్కర స్నానం ఆచరిస్తున్న భక్తులు



ప్రముఖుల పుష్కర స్నానాలు

పదో రోజు శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ కృష్ణభాస్కర్, సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పుష్కర స్నానాలాచరించారు. అనంతరం కాళేశ్వరాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంచనాలకు మించి భక్తుల రాక

పుష్కరాలకు అంచనాలకు మించి భక్తులు హాజరవుతోంది. 2013 జూన్ 4న జరిగి సరస్వతి పుష్కరాల్లో 12 రోజుల్లో 50 వేల పై చిలుకు మంది భక్తులు వస్తే.. ఈ ఏడాది నిర్వహిస్తున్న పుష్కరాలకు రోజుకే లక్షకు పెగా హాజరవుతుండడం విశేషం. అప్పటి పుష్కరాలపై ఆ ప్రభుత్వం దృష్టి సారించకపోవడం, ప్రచారం చేయలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టి రూ. 35 కోట్లు మంజూరు చేసి ఏర్పాట్లు చేయడంతో గడిచిన 10 రోజుల్లోనే 10 లక్షలపై చిలుకు మంది భక్తజనం పుష్కరాలకు రావడం విశేషం.

నేడు గవర్నర్ దంపతుల రాక..

నేడు (ఆదివారం)రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు పుష్కరాలకు రానున్నారు. గవర్నర్ దంపతులు ఉదయం 11 గంటలకు నేరుగా బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 నుంచి 11.45 వరకు సరస్వతి నదిలో పుష్కరసాన్నం, త్రివేణి సంగమం వద్ద సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి నేరుగా ముక్తీశ్వరాలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం త్రివేణి గెస్ట్ హౌస్‌కు చేరుకొని కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 12.55 గంటలకు హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.



నదికి హారతి ఇస్తున్న కాశీ పండితులు

వైభవంగా నవరత్నమాల హారతి

కాళేశ్వరం, మే 24 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వర క్షేత్ర త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కరాలను పురస్కరించుకుని పదో రోజైన శనివారం రాత్రి 7 గంటల నుంచి 7.40 గంటల వరకు ఏడుగురు కాశీ పండితులు నవరత్నమాల హారతిని వైభవంగా నిర్వహిం చారు. ఆధ్యాత్మిక సంగీత నేపథ్యంతో పలు అష్టకాలతో ఓంకార, నాగ, పంచ, సూర్య, చంద్ర, నంది, సింహ, కుంభ, నక్షత్ర హారతులతో కూడిన నవరత్న హారతిని ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, వందలాది మంది భక్తుల సమక్షంలో కనుల పండువగా త్రివేణి సంగమం అంతర్వాహిని సరస్వతి మాతకు సమర్పించారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సాంస్కృతిక, సంప్రదాయ విలువలు, ధార్మిక పరంపరను ఉత్సవాల ద్వారా భవిష్యత్ తరాలకు అందించడం సంతోషకరమన్నారు. ఈ నవరత్నమాల హారతి కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయ అధికారులు వందలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



రెండు వైపుల వెళ్తున్న ఆర్టీసీ బస్సులు

ఆర్టీసీ బస్సులకు వన్ వే మినహాయింపు

మద్దులపల్లి వద్ద నూతన పార్కింగ్ ఏర్పాటు

కాళేశ్వరం, మే 24 (ఆంధ్రజ్యోతి): పుష్కరాలకు నిత్యం వేలాదిగా వస్తున్న ప్రైవేట్ వాహనాలతో పాటు వందలాది బస్సులు రోడ్డుపై ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పోలీస్ అధికారులు అన్నారం క్రాస్ నుంచి అన్నారం, చంద్రుపల్లి, పూసుకుపల్లి, ఇప్పలబోరు మీదుగా పుష్కరఘాట్ పార్కింగ్ స్థలాలకు వన్ వేగా మార్చి వాహనాలు పంపారు. కాని చిన్న రోడ్లపై పెద్దగా ఉండే బస్సులతో ట్రాఫిక్ కష్టాలు పెరగడంతో అధికారులు బస్సులను అన్నారం క్రాస్ మీదుగా కాళేశ్వరం తాత్కాలిక బస్టాండ్‌కు పంపించారు. దీంతో బస్సులు నేరుగా వెళ్లడంతో భక్తులకు ఇబ్బందులు తప్పాయి. మరోవైపు చివరి రెండు రోజులు భక్తుల సంఖ్య రెండు లక్షలు దాటుతుందనే అంచనాతో పోలీసులు మద్దులపల్లి వద్ద కూడా నూతన పార్కింగ్ ఏర్పాటు చేశారు.



స్వామివారికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



ఆలయంలో భక్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ



పుష్కరఘాట్‌కు తరలి వస్తున్న భక్తులు

విప్లవాగ్నిని రగిలించిన నేల

మావోయిస్టు దళపతులు విప్లవ పాఠాలు నేర్చుకున్నది ఓరుగల్లులోనే..

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

భుమి కోసం.. భుక్తి కోసం అనే నినాదంతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని నక్సల్బరీ అనే మారుమూల గ్రామంలో 1964లో నక్సలైట్ ఉద్యమం పురుడు పోసుకుంది. భూస్వాముల నుంచి పీడిత ప్రజల విముక్తి, తుపాకి ద్వారానే రాజ్యాధికారం సాధించాలనే ధ్యేయంతో చారుమజుందార్ నాయకత్వంలో ప్రారంభమైన నక్సల్స్ ఉద్యమం కాలక్రమేణ అనేక పరిణామాలకు లోనైంది. 1967లో ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు విస్తరించింది. దశాబ్దకాలం పాటు ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెట్టిన ఈ ఉద్యమంపై అప్పటి హోంమంత్రి జలగం వెంగళరావు ఉక్కుపాదం మోపారు. దీంతో అక్కడ గతితప్పిన ఉద్యమం ఓరుగల్లులో ఊపిరి పోసుకుంది. అప్పటికే 1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలికలు రావటంతో కొండపల్లి సీతారామయ్య రాజకీయాల నుంచి వైదొలిగారు.

వరంగల్ (కాజీపేట)లోని ఫాతిమా సెయింట్ గాబ్రియల్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేయటం ప్రారంభించారు. ఇదే పాఠశాలలో పని చేస్తున్న కేజీ సత్యమూర్తితో కొండపల్లికి స్నేహం ఏర్పడింది. దాదాపు ఐదేళ్లకు పైగా కొండపల్లితో పాటు సత్యమూర్తి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు. కొన్నాళ్లకు ఇద్దరూ సీపీఐ(ఎంఎల్)లో చేరారు.

కొన్నాళ్లకు సీపీఐ(ఎంఎల్)లో అంతర్గత కలహాలు రావటంతో 1972లో కొండపల్లి సీపీఐ(ఎంఎల్) కేంద్ర ఆర్గనైజింగ్ కమిటి(సీవోసీ)లో సభ్యుడిఎంపికయ్యారు. 1977లో సీవోసీ నుంచి విడిపోయి, 1980 ఏప్రిల్ 22న సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పీపుల్స్‌వార్ ఉద్యమం తెలంగాణలో బలపడింది. అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటూ నాయకత్వ మార్పిడి జరుగుతూ వచ్చింది.



అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చలు విఫలం కావటంతో దేశంలోని మరో రెండు విప్లవ సంస్థలతో కలిసి 2004 సెప్టెంబరు 21 సీపీఐ మావోయిస్టుగా ఏర్పడింది. దీనికి ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతిని జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ గ్రామంలో జన్మించిన గణపతి తొలినాళ్లలో ఎల్గందల్ గ్రామంలో 1971 నుంచి 74 వరకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఉద్యోగాన్ని మధ్యలోనే మానేసి 1974లో ఉన్నత చదువుల కోసం వరంగల్‌కు మకాం మార్చారు. హనుమకొండ ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కాలేజీలో బీ.ఎడ్ కోర్సులో చేరారు. ఈ క్రమంలోనే వరంగల్‌లో కొండపల్లి సీతారామయ్య, నల్లా ఆదిరెడ్డిలతో గణపతికి పరిచయం ఏర్పడింది. కొండపల్లితో పాటు పీపుల్స్‌వార్ ఏర్పాటులో వ్యవస్థాపకుడి ఉన్నారు. 1992లో కొండపల్లి సీతారామయ్యను పార్టీ నుంచి బహిష్కరించిన తరువాత గణపతికి రాష్ట్రకార్యదర్శి పగ్గాలు ఇచ్చింది పార్టీ. 2004లో పీపుల్స్‌వార్ ఇతర విప్లవ పార్టీలు విలీనమైన తరువాత కొత్తగా ఏర్పడిన సీపీఐ మావోయిస్టుకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన గణపతి 2018వరకు కొనసాగారు. ఆ తరువాత అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలిగారు.

గణపతి తరువాత మావోయిస్టు జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన నంబాల కేశవరావు అలియాస్ గంగన్న ఏపీలోని శ్రీకాకుళం జిల్లా జీయన్నపేటకు చెందిన వారు. ఇంజనీరింగ్ చదువు కోసం వరంగల్‌కు వచ్చిన కేశవరావు 1974లో వరంగల్ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ(ఆర్ఈసీ)లో బీటెక్ పూర్తి చేశారు. ఈ సమయంలోనే రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)లో కీలకంగా వ్యవహరించారు. ఎంటెక్ చదువుతుండగానే 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించారు. దీంతో ఎంటెక్ మధ్యలోనే మానేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. పార్టీలో అంచలంచెలుగా ఎదిగి సైనిక విభాగం సెంట్రల్ మిలటరీ కమిషన్ బాధ్యతలు చేపట్టారు. మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి గణపతి 2018లో వైదొలగటంతో ఆ బాధ్యతలు కేశవరావుకు పార్టీ నాయకత్వం అప్పగించింది. అప్పటి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్న కేశవరావు ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. పీపుల్స్‌వార్, మావోయిస్టు పార్టీలకు సారధ్యం వహించిన కీలక నేతలకు ఓరుగల్లు నేపథ్యం ఉంది. ఇక్కడ నేర్చుకున్న విప్లవ పాఠాలతోనే వారు ప్రజా ఉద్యమాలకు బాటలు వేశారు.

మరో నక్సల్బరీ ఓరుగల్లు..

60 ఏళ్ల విప్లవ ఉద్యమ చరిత్రలో వరంగల్‌కు నక్సల్బరీకి ఉన్నంత చరిత్ర ఉంది. మావోయిస్టు పార్టీకి సారథులను తయారు చేసిన ప్రాంతంగా గుర్తింపు ఉంది. పార్టీకి చీఫ్ కమాండర్‌లుగా పని చేసిన కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి, నంబాల కేశవరావులు ఓరుగల్లు నుంచే విప్లవం రగిలించారు. వీరి స్ఫూర్తితో వందలాది మంది పోరుబాట పట్టారు. మావోయిస్టు పార్టీకి మహబూబాబాద్ జిల్లా కొత్తగూడకు చెందిన యాప నారాయణ రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి 2022లో కరోనాతో మృతి చెందారు. ఆ తరువాత ములుగు జిల్లా కల్వలపల్లికి చెందిన బడే చొక్కారావుకు పార్టీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించింది. జాతీయ, రాష్ట్ర నాయకత్వంలో ఓరుగల్లు నేపథ్యం ఉన్న నేతలే కొనసాగుతున్నారు. భూమి కోసం.. భుక్తి కోసం మొదలైన పోరాటంలో వరంగల్‌లో అనేక ఉద్యమాలు, భూపోరాటాలు జరిగాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు ఉద్యమాన్ని తుదిముట్టించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఆనాడు ఉద్యమ బాట పట్టిన కీలక నేతలు ఒక్కొక్కరు నేలకొరుగుతున్నారు.

విప్లవ కేంద్రాలుగా విద్యాలయాలు..

వరంగల్ అనేక ఉద్యమాలకు కేరాఫ్‌గా నిలిచింది. కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి, నంబాల కేశవరావు లాంటి అగ్రనేతలు ఇక్కడే పాఠాలు నేర్చుకోగా, వీరి అడుగు జాడల్లో వందలాది మంది అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రధానంగా వరంగల్‌లోని ఆర్ఈసీ (ప్రస్తుత నిట్) విప్లవకారులను తయారు చేసే కేంద్రంగా ఉండేది. ఆర్ఈసీలోని రాడికల్ విద్యార్థి సంఘం నేతలు మురళీమోహన్, ఆనందరావు, సుధాకర్‌లు మెదక్‌లో ఒక దళంగా ఏర్పడి విప్లవోద్యమాన్ని నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో వీరిని 1974 జూలై 24న గిరాయిపల్లి అడవుల్లో చెట్టుకు కట్టేసి కాల్చి చంపినట్లుగా అప్పట్లో ప్రచారం జరిగింది.

కృష్ణా జిల్లాకు చెందిన చెరుకూరి రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్ 1974లో వరంగల్ ఆర్ఈసీలో బీటెక్ పూర్తి చేశారు. ఈ క్రమంలోనే ఆర్ఎస్‌యూలో చేరి విప్లవోద్యమంలో చురుకుగా పని చేశారు. అజ్ఞాతంలోకి వెళ్లిన రాజ్‌కుమార్ మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేశారు. 2010 జూలై 1న ఆదిలాబాద్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. వీరితో పాటు సూరపనేని జనార్దన్‌రావు, ముక్కు సుబ్బారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి తదితర అనేక మంది విప్లవకారులకు వరంగల్ ఆర్ఈసీ కేంద్రంగా ఉండేది. వీరితో పాటు కాకతీయ యూనివర్సిటీ(కేయూసీ)లో చదువుతున్న క్రమంలో పులి అంజయ్య, కత్తి మోహన్‌రావు, లింగమూర్తిలతో పాటు పదుల సంఖ్యలో యువకులు విప్లవబాట పట్టారు. కేఎంసీలో వైద్యవిద్య చదువుతూనే డాక్టర్ చిరంజీవి, ప్రసాద్ లాంటివారు నక్సల్స్ సిద్ధాంతాలకు ఆకర్షితులై అజ్ఞాతంలోకి వెళ్లారు. సీకేఎం కాలేజీ కూడా నక్సల్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండేది. క్రాంతి రణదేవ్, నాగేశ్వర్‌రావు, రామకృష్ణ, ఎల్‌బీ కాలేజీ నుంచి పోలం సుదర్శన్‌రెడ్డి(ఆర్‌కే) తదితరులు విద్యార్థి దశలోనే ఉద్యమ బాట పట్టారు. అప్పుడు అనేక మంది ప్రొఫెసర్లు వామపక్షవాదులుగా ఉండేవారు. చదువుతో పాటు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, విప్లవ పోరాటలపై విద్యార్థుల్లో అవగాహన తెచ్చేవారు. దీంతో వరంగల్‌లోని ప్రతి విద్యాలయం ఓ విప్లవ క్షేత్రంగా ఉండేదనే టాక్ ఉంది.



ఫైనల్‌కు శ్రీకాంత్

మలేసియా మాస్టర్స్

కౌలాలంపూర్: ఎన్నాళ్లకెన్నాళ్లకు.. అప్పుడెప్పుడో 2019లో ఇండియా ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన తెలుగు షట్లర్ కిడాంబి శ్రీకాంత్ ఆరేళ్ల తర్వాత ఓ బీడబ్ల్యూఎఫ్ టూర్ ఈవెంట్‌లో ఫైనల్‌కు చేరాడు. ఫామ్‌లేమికి చెక్ పెడుతూ, తన జోరు కొనసాగిస్తూ కిడాంబి.. మలేసియా మాస్టర్స్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో టైటిల్‌ఫైట్‌కు దూసుకెళ్లాడు. శనివారం ఇక్కడ జరిగిన సింగిల్స్ సెమీఫైనల్లో 32 ఏళ్ల శ్రీకాంత్ 21-18, 24-22తో జపాన్‌కు చెందిన యుషి తనకను ఓడించాడు. ఆదివారం జరిగే తుదిపోరులో చైనా షట్లర్ లి షి ఫెంగ్‌తో శ్రీకాంత్ అమీతుమీ తేల్చుకోనున్నాడు.

పంజాబ్‌కు పంచ్

విజయంతో ఢిల్లీ బైబై

రాణించిన సమీర్ రిజ్వీ • ముస్తాఫిజుర్‌కు 3 వికెట్లు



సమీర్ రిజ్వీ (58 నాటౌట్)

జైపూర్: టాప్-2లో నిలిచేందుకు పోటీపడుతున్న జట్లకు వరుసగా మూడో రోజూ ప్రతికూల ఫలితమే ఎదురైంది. గుజరాత్, బెంగళూరు తరహాలోనే తాజాగా పంజాబ్ కింగ్స్‌కు పంచ్ పడింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి తప్పుకొన్న ఢిల్లీ క్యాపిటల్స్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో అదరగొట్టింది. అగ్రస్థానంపై కన్నేసిన పంజాబ్‌పై శనివారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో నెగ్గింది. తద్వారా 15 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. భారీ ఛేదనలో సమీర్ రిజ్వీ (25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 58 నాటౌట్) అజేయ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 206 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 53), స్టొయినిస్ (16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 44 నాటౌట్), ఇన్‌గ్లిస్ (12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) రాణించారు. ముస్తాఫిజుర్‌కు 3.. విప్రజ్, కుల్దీప్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 19.3 ఓవర్లలో 4 వికెట్లకు 208 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు రాహుల్ (35), డుప్లెసి (23) తొలి వికెట్‌కు 55 పరుగులు జోడించారు. ఆ తర్వాత కరుణ్ నాయర్ (44) భారీ షాట్లతో విరుచుకుపడగా.. డెత్ ఓవర్లలో సమీర్ రిజ్వీ పంజాబ్ బౌలర్లను ఆడుకున్నాడు. అతడికి స్టబ్స్ (18 నాటౌట్) సహకరించడంతో ఢిల్లీ ఎలాంటి ఒత్తిడికి గురికాలేదు. చివరి ఓవర్‌లో 8 పరుగులే అవసరమవగా, రిజ్వీ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. హర్‌ప్రీత్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సమీర్ రిజ్వీ నిలిచాడు.

స్టొయినిస్ ధనాధన్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ శ్రేయాస్ నిలకడతో పాటు ఆఖర్లో స్టొయినిస్ జోరుతో జట్టు 200 దాటింది. ఓపెనర్ ప్రియాన్ష్ (6) విఫలమైనా ప్రభ్‌సిమ్రన్-ఇన్‌గ్లిస్ జోడీ చెలరేగింది. ఆరో ఓవర్‌లో 6,4 బాది ఇన్‌గ్లిస్ అవుటైనా పవర్‌ప్లేలో జట్టు 60/2 స్కోరు సాధించింది. రెండో వికెట్‌కు వీరు 47 పరుగులు జత చేశారు. విప్రజ్ బౌలింగ్‌లో స్కూప్ షాట్‌కు వెళ్లి ప్రభ్‌సిమ్రన్ బౌల్డయ్యాక ఆటలో కాస్త వేగం తగ్గింది. అయితే శ్రేయాస్ అర్ధసెంచరీతో జట్టును ఆదుకున్నాడు. నేహల్ (16), శశాంక్ (11) విఫలమైనా కెప్టెన్‌కు స్టొయినిస్ సహకరించాడు. 17వ ఓవర్‌లో అతడి 6,6,4.. శ్రేయాస్ 4తో 25 పరుగులు వచ్చాయి. కానీ కుల్దీప్ ఒకే ఓవర్‌లో శ్రేయాస్, అజ్మతుల్లా (1) వికెట్లు తీశాడు. అయినా 19వ ఓవర్‌లో మరోసారి చెలరేగిన స్టొయినిస్ 6,4,4,6తో 22 రన్స్ రాబట్టాడు. ముస్తాఫిజుర్ ఆఖరి ఓవర్‌లో పది పరుగులే ఇచ్చి జాన్సెన్ (0)ను అవుట్ చేశాడు.

స్కోరుబోర్డు

పంజాబ్: ప్రియాన్ష్ (సి) స్టబ్స్ (బి) ముస్తాఫిజుర్ 6, ప్రభ్‌సిమ్రన్ (బి) విప్రజ్ 28, ఇంగ్లిస్ (స్టంప్డ్) స్టబ్స్ (బి) విప్రజ్ 32, శ్రేయాస్ (సి) మోహిత్ (బి) కుల్దీప్ 53, నేహల్ (సి) డుప్లెసి (బి) ముకేశ్ 16, శశాంక్ (సి) స్టబ్స్ (బి) ముస్తాఫిజుర్ 11, స్టొయినిస్ (నాటౌట్) 44, అజ్మతుల్లా (సి) రిజ్వీ (బి) కుల్దీప్ 1, జాన్సెన్ (సి) స్టబ్స్ (బి) ముస్తాఫిజుర్ 0, హర్‌ప్రీత్ (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 20 ఓవర్లలో 206/8, వికెట్ల పతనం:** 1-8, 2-55, 3-77, 4-118, 5-144, 6-172, 7-174, 8-197; బౌలింగ్: ముకేశ్ 4-0-49-1, ముస్తాఫిజుర్ 4-0-33-3, మోహిత్ శర్మ 4-0-47-0, విప్రజ్ 4-0-38-2, కుల్దీప్ 4-0-39-2.

ఢిల్లీ: రాహుల్ (సి) శశాంక్ (బి) జాన్సెన్ 35, డుప్లెసి (సి) ప్రియాన్ష్ (బి) హర్‌ప్రీత్ 23, కరుణ్ నాయర్ (బి) హర్‌ప్రీత్ 44, అటల్ (సి) అర్ష్‌దీప్ (బి) ప్రవీణ్ దూబే 22, సమీర్ రిజ్వీ (నాటౌట్) 58, స్టబ్స్ (నాటౌట్) 18, **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 19.3 ఓవర్లలో 208/4; వికెట్ల పతనం:** 1-55, 2-65, 3-93, 4-155; **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4-0-35-0, అజ్మతుల్లా 4-0-46-0, హర్‌ప్రీత్ బ్రార్ 4-0-41-2, జాన్సెన్ 4-0-41-1, ప్రవీణ్ దూబే 2-0-20-1, స్టొయినిస్ 1.3-0-21-0.

నేటి మ్యాచ్‌లు

గుజరాత్ x చెన్నై — మ.3.30 నుంచి — వేదిక: అహ్మదాబాద్

హైదరాబాద్ x కోల్‌కతా — రా.7.30 నుంచి — వేదిక: ఢిల్లీ

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
గుజరాత్	13	9	4	0	18	0.602
పంజాబ్	13	8	4	1	17	0.327
బెంగళూరు	13	8	4	1	17	0.255
ముంబై	13	8	5	0	16	1.292
ఢిల్లీ	14	7	6	1	15	0.011
లఖ్‌నవూ	13	6	7	0	12	-0.337
కోల్‌కతా	13	5	6	2	12	0.193
హైదరాబాద్	13	5	7	1	11	-0.737
రాజస్థాన్	14	4	10	0	8	-0.549
చెన్నై	13	3	10	0	6	-1.030

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

టెస్టుల్లో కొన్నేళ్లుగా జట్టుకు మూలస్తంభాలుగా ఉన్న రోహిత్, కోహ్లీ ఒక్కసారిగా గుడ్‌బై చెప్పడంతో.. సంధి దశలో ఉన్న టీమిండియాను నడిపించే నవతరం నాయకుడిగా శుభ్‌మన్ గిల్ సరికొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాడు. యువ సారథిగా భవిష్యత్ భారత జట్టును నిర్మించనున్నాడు. ఇంగ్లండ్ టూర్‌లో గిల్ నూతన ప్రస్థానం ఆరంభం కానుంది. ఐపీఎల్‌లో అదరగొడుతున్న సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్‌లకు తొలిసారి రెడ్‌బాల్ జట్టులో చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న కరుణ్ నాయర్‌కు ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు.

నవతరం నాయకుడు వచ్చాడు



శుభ్‌మన్ గిల్‌కే టెస్టు జట్టు పగ్గాలు

సుదర్శన్, అర్ష్‌దీప్‌కు పిలుపు

- వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్
- బుమ్రా ఆడేది కొన్ని మ్యాచ్‌లే
- ఫిట్‌నెస్ లేమితో షమి అవుట్



అర్ష్‌దీప్



సుదర్శన్

ముంబై: రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత జట్టు పగ్గాలు అందుకొనేది ఎవరనే సస్పెన్స్‌కు తెరపడింది. ఊహాగానాలకు తగినట్టుగానే భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. వచ్చేనెల 20 నుంచి జరిగే ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటించే టీమిండియాను శనివారం సెలెక్టర్లు ప్రకటించారు. డాషింగ్ బ్యాటర్, 27 ఏళ్ల రిషభ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత సంధి దశలో ఉన్న భారత జట్టుకు అంతగా అనుభవం లేని 18 మంది సభ్యుల జట్టును సెలెక్టర్లు ఎంపిక చేసి ఒకరకంగా సాహసమే చేశారు. 32 టెస్టులు ఆడిన గిల్ 35.05 సగటుతో 1893 పరుగులు చేశాడు. కాగా, ఈ పర్యటన నుంచి పెద్దగా ఆశిస్తున్నదేమీ లేని నేపథ్యంలో గిల్ సాధించే అనుభవం భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని సెలెక్టర్లు చెబుతున్నారు. 'ఏడాది క్రితమే గిల్‌పై దృష్టిసారించాం. భవిష్యత్‌లో భారత జట్టును నడిపించగల సామర్థ్యం అతడిలో ఉందని భావించాం' అని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. కాగా, సుదీర్ఘ సిరీస్‌కు ఫిట్‌గా ఉండడన్న కారణంతో సీనియర్ పేసర్ మహ్మద్ షమిని జట్టు నుంచి తప్పించారు. అయితే, వైద్యుల సూచనల మేరకు షమిని పరిగణనలోకి తీసుకోలేదని అగార్కర్ తెలిపాడు. అతడి స్థానంలో ఐపీఎల్‌లో అదరగొ డుతున్న అర్ష్‌దీప్ సింగ్‌ను తొలిసారి టెస్టులకు ఎంపిక చేసినట్టు చెప్పా డు. 'ఐపీఎల్ సందర్భంగా గతవారం గాయానికి గురైన షమి ఇటీవలే ఎంఆర్ఐ స్కాన్ తీయించుకొన్నాడు. అయితే, సిరీస్‌కు అతను ఫిట్‌గా ఉండడని వైద్యులు తేల్చారు' అని అగార్కర్ తెలిపాడు. మొత్తంగా టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ (2025-27) కోసం భారత జట్టు నిర్మాణం ఇంగ్లండ్ సిరీస్‌తో ఆరంభమవుతుంది. గిల్ భారత టెస్టు జట్టుకు 37వ కెప్టెన్.

ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్, జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్, కుల్దీప్ యాదవ్.



నాయర్.. 8 ఏళ్ల తర్వాత

రోహిత్, కోహ్లీ స్థానాల్లో సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ జట్టులోకొచ్చారు. ఈ ఐపీఎల్‌లో పరుగుల వరదపారిస్తున్న గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్‌కు తొలిసారి పిలుపు అందగా.. ఎనిమిదేళ్ల తర్వాత కరుణ్ రీఎంట్రీ ఇచ్చాడు. ఈ ఐపీఎల్‌లో సుదర్శన్ 638 రన్స్ చేసి టాప్‌స్కోరర్‌గా ఉన్నాడు. ఇక, నాయర్ చివరిసారిగా 2017లో టెస్టు ఆడాడు. సెహ్వాగ్ తర్వాత టీమిండియాలో ట్రిపుల్ సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డులకెక్కిన కరుణ్.. ఆ తర్వాత అంతగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ, దేశవాళీలో మెరుగైన ప్రదర్శనతో సెలెక్టర్ల తలుపులు తడుతూనే ఉన్నాడు. అయితే కోహ్లీ రాజీనామాతో నాయర్‌కు అదృష్టం కలిసొచ్చింది. పేసర్ హర్షిత్ రాణా, బ్యాటర్లు శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్‌లకు జట్టులో చోటు దక్కలేదు. అయితే, సర్ఫరాజ్‌కంటే అనుభవజ్ఞుడైన నాయర్‌కు సెలెక్టర్లు ఓటేశారు. ఆస్ట్రేలియా టూర్‌లో ఆడిన దేవ్‌దత్ పడిక్కల్ ఫిట్‌నెస్ సమస్యలతో చోటు కోల్పోయాడు.

5

పిన్న వయసులో భారత టెస్టు జట్టు సారథిగా ఎంపికైన ఐదో ఆటగాడు గిల్ (25 ఏళ్ల 258 రోజులు). మన్సూర్ అలీఖాన్ పటౌడి (21 ఏళ్లు), సచిన్ (23 ఏళ్లు), కపిల్ దేవ్ (24 ఏళ్లు), రవిశాస్త్రి (25 ఏళ్ల 229 రోజులు).. గిల్ కంటే ముందున్నారు.



బుమ్రాకు ఎందుకు వద్దంటే..?

కెప్టెన్సీ కోసం గిల్‌తోపాటు బుమ్రా పేరు గట్టిగానే వినిపించింది. అయితే, ఫిట్‌నెస్ ఇబ్బందుల కారణంగానే బుమ్రాకు జట్టు పగ్గాలు అప్పగించలేదు. అసలు సిరీస్‌లోని ఐదు టెస్టులకు బుమ్రా అందుబాటులో ఉండడం కష్టమేనని అగార్కర్ అన్నాడు. బుమ్రాపై పని ఒత్తిడి భారం పడకుండా చూడాలని ఫిజియో, వైద్యులు సూచించారు. ఈ క్రమంలో బుమ్రా రెండు, మూడు టెస్టులకే అందుబాటులో ఉండే అవకాశాలున్నాయని అగార్కర్ పేర్కొన్నాడు. రిజర్వు ఓపెనర్‌గా అభిమన్యు ఈశ్వరన్‌ను ఎంపిక చేశారు. అయితే, బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ సామర్థ్యంపై సందేహాలుండడంతో.. శార్దూల్ ఠాకూర్‌కు కూడా జట్టులో చోటిచ్చారు. శార్దూల్ చివరిగా 2023లో టెస్టు ఆడాడు. గత ఇంగ్లండ్ పర్యటనలో ఓవల్ టెస్ట్‌లో శార్దూల్ వరుసగా అర్ధ శతకాలు బాదడంతో భారత్ గెలిచిన సంగతి తెలిసిందే.

ఇక 'శుభ్' ఆరంభం!

(ఆంధ్రజ్యోతి క్రీడావిభాగం)

టెస్టుల్లో రోహిత్ వారసుడిగా 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌కు టెస్టు పగ్గాలు అప్పగించారు. భారత క్రికెట్‌కు వెన్నెముకగా నిలిచిన విరాట్, రోహిత్ దూరమైన వేళ ఈ సంధి దశను అధిగమించేందుకు బీసీసీఐ ఈ యువ ఆటగాడిపై భరోసా ఉంచడం విశేషమే. అరంగేట్రం చేసిన ఐదేళ్లకే కెప్టెన్‌గా అందలం దక్కడంతో గిల్ కెరీర్ గ్రాఫ్‌ను నెటిజన్లు కొనియాడుతున్నారు. 2018 అండర్-19 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్‌పై సెంచరీతో గిల్ అందరి దృష్టినీ ఆకర్షించాడు. అప్పటి కోచ్ ద్రవిడ్ పట్టుబట్టి మరీ గిల్‌ను జట్టులోకి తీసుకున్నాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ టూర్‌లో ఇండియా 'ఎ' తరపున రాణించాడు. అలాగే వెస్టిండీస్ 'ఎ'తో జరిగిన టెస్టులో డబుల్ సెంచరీతో వెనుదిరిగి చూడలేదు. చక్కటి టెక్నిక్, టెంపర్‌మెంట్ కలిగిన బ్యాటింగ్ కారణంగా 2019లోనే వన్డే జట్టులోకొచ్చాడు. అయితే గిల్ సక్సెస్ వెనుక అతడి తండ్రి లఖ్విందర్ కృషి ఎనలేనిది. కొడుకు దృష్టంతా క్రికెట్‌పైనే ఉండేందుకు తమ గ్రామం నుంచి మొహాలీకి మకాం మార్చాడు. కొన్నేళ్లపాటు బంధువుల వివాహాలకు కూడా హాజరుకాలేదట. అప్పటి త్యాగాలకు ప్రస్తుతం ఘనమైన ప్రతిఫలమే దక్కింది. పాతికేళ్ల వయస్సులోనే సుదీర్ఘ ఫార్మాట్‌లో జట్టును నడిపించే స్థాయికి ఎదిగాడు. మరోవైపు ఈ ప్రయాణం సవాళ్లతో కూడుకున్నదే అయినా.. భారత టెస్టు జట్టు గిల్ ఆధ్వర్యంలో శుభ్ ఆరంభంగా కొనసాగాలని ఆశిద్దాం.





ఆ ఇద్దరి లోటు పూడ్చలేనిది: అగార్కర్

జట్టులో రోహిత్, కోహ్లీ లేని లోటును పూడ్చడం కష్టమేనని అగార్కర్ అన్నాడు. కానీ, రాబోయే ఇంగ్లండ్ టూర్‌లో మిగతా ఆటగాళ్లు ఆ బాధ్యతలు అందుకొంటారని ఆశిస్తున్నట్టు చెప్పాడు. ఈ నెల 7న రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించగా.. 12న కోహ్లీ టెస్టుల నుంచి వైదొలుగుతున్నట్టు బాంబ్ పేల్చాడు. అయితే, చాంపియన్స్ ట్రోఫీ తర్వాత గత నెలలోనే తాను టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాలనుకొంటు న్నట్టు కోహ్లీ తనకు చెప్పాడని అగార్కర్ తెలిపాడు.

'25' వేటలో జొకో!

సోనీ లివ్‌లో మ. 2.30 నుంచి

- నేటి నుంచి ఫ్రెంచ్ ఓపెన్
- ఫేవరెట్లుగా అల్కారజ్, సిన్నర్



పారిస్: క్లేకోర్ట్ రారాజు రఫెల్ నడాల్ రిటైర్మెంట్ తర్వాత జరుగుతున్న తొలి ఫ్రెంచ్ ఓపెన్‌లో యువ హవా నడవనుంది. డిఫెండింగ్ చాంప్ కార్లోస్ అల్కరజ్, జానిక్ సిన్నర్ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందనే అంచనాలున్నాయి. ఆదివారం నుంచి జరిగే టోర్నీలో సిన్నర్ టాప్ సీడ్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఇక, రికార్డు స్థాయిలో 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉన్న సెర్బియా యోధుడు నొవాక్ జొకోవిచ్.. రోలాండ్ గారోస్‌లోనే ఆ ఫీట్ పూర్తిచేయాలనుకొంటున్నాడు. అయితే, ఆరోసీడ్ జొకోవిచ్, సిన్నర్ ఒకే పార్శ్వంలో ఉండడంతో సెమీస్‌లో ఇద్దరూ తలపడే చాన్సుంది. తొలి రౌండ్‌లో మెకెంజీతో జొకో, ఆర్థర్ (ఫ్రాన్స్)తో సిన్నర్ తలపడనున్నారు. క్వాలిఫయర్ జిప్పరీ (ఇటలీ)తో అల్కారజ్ ఆడనున్నాడు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ సబలెంక ఫేవరెట్ కాగా... మూడుసార్లు డిఫెండింగ్ చాంప్ స్వియటెక్, గతేడాది రన్నరప్ పాలినీ, రెండో సీడ్ కోకో గాఫ్ టైటిల్ రేసులో ఉన్నారు.

షూటర్ ముకేశ్‌కు కాంస్యం

సుహ్ల్ (జర్మనీ): జూనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో గుంటూరు షూటర్ నేలవల్లి ముకేశ్ కాంస్య పతకం కొల్లగొట్టాడు. 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్‌లో ముకేశ్ మూడోస్థానంలో నిలిచాడు. మరో భారత షూటర్ నరేన్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో కాంస్యం నెగ్గాడు.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్ విజయం

నాటింగ్‌హామ్: జింబాబ్వేతో ఏకైక టెస్టులో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 45 పరుగుల తేడాతో గెలిచింది. తొలి ఇన్నింగ్స్‌ను ఇంగ్లండ్ 565/6 వద్ద డిక్లేర్ చేసింది. కాగా, జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 265 పరుగులకే ఆలౌటై ఫాలోఆన్‌లో పడింది. ఆటకు మూడో రోజైన శనివారం ఓవర్‌నైట్ స్కోరు 30/2తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన జింబాబ్వే 255 రన్స్‌కు కుప్పకూలింది.

ఖరీదైన బహుమతులు వచ్చాయా...



ఐటీ రిటర్నుల్లో వెల్లడించాల్సిందే..

భారతీయ సమాజంలో బహుమతులు (గిఫ్ట్) ఒక భాగం. పెళ్లిళ్లు, పేరంటాలు, పండగల సమయంలో బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం మన సంప్రదాయం కూడా. ఇవి నగనట్రా, ఆస్తులు లేదా ఇతర విలువైన వస్తువుల రూపంలో ఉంటాయి. ఈ బహుమతులు తీసుకోవటం సంతోషం కలిగించినా.. ఒక ఆర్థిక సంవత్సరంలో అందుకున్న బహుమతుల విలువ రూ.50,000 మించితే వాటిపై పన్ను పోటు తప్పదు. ఐటీ రిటర్నులు సమర్పించేటప్పుడు విలువతో సంబంధం లేకుండా ఈ బహుమతుల వివరాలు వెల్లడించడం మంచిది. లేకపోతే భవిష్యత్‌లో సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

1958లోనే బహుమతులపై పన్ను కోసం ప్రభుత్వం గిఫ్ట్ ట్యాక్స్ యాక్ట్ తీసుకొచ్చింది. 1998లో ఈ చట్టాన్ని రద్దు చేశారు. అయితే 2004లో మళ్లీ బహుమతులను ఆదాయ పన్ను (ఐటీ) చట్ట సవరణ ద్వారా పన్నుల పరిధిలోకి తీసుకొచ్చారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం నిర్ణీత విలువ దాటిన బహుమతులు 'ఇతర ఆదాయం' కింద పరిగణించి వాటిని అందుకున్న వ్యక్తుల నుంచి పన్ను వసూలు చేస్తారు.

వీరికి మినహాయింపు: ఐటీ చట్టంలో పేర్కొన్న దగ్గరి బంధువులు, కుటుంబసభ్యుల నుంచి అందే బహుమతులకు విలువతో సంబంధం లేకుండా పూర్తి పన్ను మినహాయింపు లభిస్తుంది.

ఇతరుల నుంచి వస్తే: ఎవరైనా ఒక వ్యక్తికి ఒక ఆర్థిక సంవత్సరంలో బంధువులు కాని వ్యక్తుల నుంచి రూ.50,000 కంటే ఎక్కువ విలువైన బహుమతులు అందితే వారిపై పన్ను పోటు తప్పదు. దీన్ని ఇతర ఆదాయంగా పరిగణించి పన్ను విధిస్తారు.

ఎవరు బంధువులు: ఐటీ చట్టం ప్రకారం తల్లిదండ్రులు, తోబుట్టువులు, జీవిత భాగస్వాములు, వారి తల్లిదండ్రులు, తోబుట్టువులు, పిల్లలు, తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు, మనవళ్లు, మనవరాళ్లు దగ్గరి బంధువుల పరిధిలోకి వస్తారు. వీరి నుంచి మనకి, మన నుంచి వీరికి అందే బహుమతులపై ఎలాంటి పన్ను వర్తించదు.

పన్ను పోటు లేని బహుమతులు

- పెళ్లిళ్ల సమయంలో వధూవరులకు వచ్చే గిఫ్ట్‌లు
- ఐటీ చట్టం పేర్కొన్న దగ్గరి బంధువుల నుంచి అందే బహుమతులు
- వారసత్వంగా లేదా వీలునామా ద్వారా సంక్రమించే గిఫ్ట్‌లు
- ప్రభుత్వం వద్ద నమోదైన మతపరమైన, దాతృత్వ ట్రస్టుల నుంచి అందే బహుమతులు
- ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రులు, వైద్య సంస్థల నుంచి అందే గిఫ్ట్‌లు
- యూనివర్సిటీలు, విద్యా సంస్థల నుంచి అందే ఉపకార వేతనాలు, గ్రాంట్లు, ఆర్థిక సాయం
- మున్సిపల్, స్థానిక ప్రభుత్వ సంస్థల నుంచి అందే బహుమతులు
- కేవలం ఒక వ్యక్తి ప్రయోజనం కోసం ఏర్పాటైన ట్రస్టుల నుంచి అందే బహుమతులు
- యాజమాన్య హక్కుల బదిలీ లేకుండా అందే బహుమతులు
- కార్లు, ఫోన్లు, టీవీలు, ఫర్నీచర్, వాచీల వంటి బహుమతుల విలువ రూ.50,000 మించినా పన్ను పోటు ఉండదు.

రిటర్నుల్లో ఎలా వెల్లడించాలి?

ఒక ఆర్థిక సంవత్సరంలో అందే బహుమతుల విలువ రూ.50,000 మించితే తప్పకుండా ఆ విషయాన్ని 'ఇతర ఆదాయం' సెక్షన్‌లో వెల్లడించాలి. ఒకవేళ వాటి విలువ రూ.50,000 కంటే తక్కువగా ఉన్నా 'ఎగ్జెంప్ట్ ఇన్‌కం' సెక్షన్‌లో వెల్లడించడం మంచిది. దీనివల్ల మన ఆదాయ వెల్లడిలో పారదర్శకత పెరిగి ఐటీ శాఖ మన రిటర్నులు స్క్రూటినీ చేసే అవకాశాలు తగ్గుతాయి.

బిజినెస్ ప్లస్

క్రెడిట్ కార్డుతో నగదు తీసుకుంటున్నారా..



తొలి రోజు నుంచే వడ్డీ

జాగ్రత్తలు తీసుకోకపోతే గుదిబండగా మారే ప్రమాదం

ఎప్పుడు ఎవరికి ఎలాంటి అవసరం వస్తుందో తెలియదు. ఆ సమయంలో చేతిలో డబ్బులు ఉంటాయనే గ్యారెంటీ లేదు. అప్పుడు బంధుమిత్రుల నుంచి లేదా బ్యాంకు నుంచి అప్పు చేయక తప్పదు. ఇవేవీ సాధ్యం కాకపోతే క్రెడిట్ కార్డు ద్వారా నగదు విత్‌డ్రా చేయడం ఒక్కటే మార్గం. అయితే ఇది అంత క్షేమం కాదు. ఇందుకు అధిక వడ్డీతో పాటు చార్జీల రూపంలోనూ భారీగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు ద్వారా అడ్వాన్స్ నగదు విత్‌డ్రాయల్స్‌లో ఉన్న సమస్యలు ఏమిటో తెలుసుకుందాం...

చార్జీలు

క్రెడిట్ కార్డు అంటేనే ఫీజులు, వడ్డీలు. ఇక ఈ కార్డులతో విత్‌డ్రా చేసే అడ్వాన్స్ నగదుపై వడ్డీ భారం మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రతి నగదు విత్‌డ్రాయల్స్‌పై కనీసం రూ.250 నుంచి రూ.500 చొప్పున ఫీజు చెల్లించాలి. విత్‌డ్రా చేసే నగదును బట్టి ప్రతి లావాదేవీ విలువలో ఇది 2.5 శాతం నుంచి 3 శాతం వరకు ఉంటుంది. క్రెడిట్ కార్డు కంపెనీలు జారీ చేసే బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లో ఈ చార్జీల వివరాలు ఉంటాయి.

వడ్డీ రేటు

క్రెడిట్ కార్డుల ద్వారా విత్‌డ్రా చేసే నగదు అడ్వాన్స్‌పై బ్యాంకులు నెలవారీ పద్ధతిలో వడ్డీ రేటు వసూలు చేస్తాయి. సాధారణంగా ఈ వడ్డీ రేటు 2.5 నుంచి 3 శాతం మధ్య ఉంటుంది.

క్రెడిట్ కార్డుపై కొనే వస్తువుల బకాయిలు చెల్లించేందుకు కొంత ఇంటరెస్ట్ ఫ్రీ గడువు ఉంటుంది. అడ్వాన్స్ నగదు విత్‌డ్రాయల్స్‌కు ఇలాంటి సౌలభ్యం ఉండదు. నగదు విత్‌డ్రా చేసిన రోజు నుంచి చెల్లించే రోజు వరకు వడ్డీ భారం తప్పదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అడ్వాన్స్ నగదు విత్‌డ్రాయల్స్‌ను ఎంత త్వరగా చెల్లిస్తే అంత మంచిది.

లేటు చెల్లింపులు వద్దు

ఈ చెల్లింపులను ఒకేసారి వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది. చేతిలో డబ్బులు లేవని కొద్దికొద్దిగా ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో చెల్లిస్తే ఫీజుల భారం తడిసి మోపెడవుతుంది. సాధారణంగా ఇది మిగిలిన బకాయి మొత్తంలో 15 నుంచి 30 శాతం వరకు ఉంటుంది. ఆలస్యంగా చేసే అడ్వాన్స్ నగదు చెల్లింపులు ఆర్థిక భారంతో పాటు క్రెడిట్ స్కోరునూ దెబ్బతీస్తాయి.

పరిమితులు

క్రెడిట్ కార్డు చేతిలో ఉన్నంత మాత్రాన ఎంత పడితే అంత అడ్వాన్స్ నగదు విత్‌డ్రాయల్స్ కుదరవు. మీ క్రెడిట్ కార్డు క్రెడిట్ లిమిట్‌లో ఒక పరిమితికి లోబడి మాత్రమే ఈ నగదు ఉపసంహరణ సాధ్యం. ఒకవేళ దీన్ని ఉపయోగించుకున్నా ఆ మొత్తాన్ని నిర్ణీత గడువులోగా ఒకేసారి చెల్లించాలి. లేకపోతే అది గుదిబండగా మారే ప్రమాదం ఉంది.



ఎల్ఐసీ గిన్నిస్ వరల్డ్ రికార్డు

ఒక్క రోజులో 5,88,107 పాలసీల విక్రయం

ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) సరికొత్త చరిత్ర సృష్టించింది. కేవలం 24 గంటల్లో 5,88,107 జీవిత బీమా పాలసీలను విక్రయించడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కింది. ఒక్క రోజులో ఇన్ని పాలసీలు అమ్మిన బీమా కంపెనీ ఇదే. ఈ జనవరి 20న సంస్థకు చెందిన 4,52,839 ఏజెంట్లు ఈ పాలసీలను విక్రయించినట్లు ఎల్ఐసీ వెల్లడించింది. "ఇది మా ఏజెంట్ల అవిశ్రాంత అంకితభావం, నైపుణ్యం, నైతికతకు బలమైన ధ్రువీకరణ. మా కస్టమర్లు, వారి కుటుంబాలకు బీమా ద్వారా ఆర్థిక రక్షణ కల్పించాలన్న మా లక్ష్యం పట్ల నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది" అని ఎల్ఐసీ పేర్కొంది. 'మ్యాడ్ మిలియన్ డే' పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ జనవరి 20న ప్రతి ఏజెంట్ కనీసం ఒక పాలసీనైనా విక్రయించాలని ఎల్ఐసీ ఎండీ, సీఈఓ సిద్ధార్థ మొహంతి కోరారు. దాంతో ఏజెంట్లందరూ కలిసి రికార్డు స్థాయిలో పాలసీలను విక్రయించారు.

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	120	విజయవాడ	119
వరంగల్	120	గుంటూరు	122
కరీంనగర్	120	ఒంగోలు	122
మహబూబ్‌నగర్	120	చిత్తూరు	111
కర్నూలు	120	నెల్లూరు	116
విశాఖపట్నం	116	అనంతపురం	116
గోదావరి	119		

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



25వ తేదీ			
హైదరాబాద్	500	విజయవాడ	510
వరంగల్	502	గోదావరి	485
చిత్తూరు	603	విశాఖపట్నం	513
		డజను గుడ్లు రూ. 72	

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	98,080 ▲	89,900 ▲	1,10,900 ▼
విజయవాడ	99,700 ▲	93,500 ▲	99,700 ▼
విశాఖపట్నం	98,080 ▼	89,900 ▲	1,10,900 ▲
రాజమండ్రి	98,070 ▲	89,900 ▲	1,03,000 ▲
ప్రొద్దుటూరు	96,200 ▼	88,500 ▼	99,200 ▼
ముంబై	95,471	87,451	96,909

పశు వైద్యశాలకు వైద్యుడిని నియమించాలి

● జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్

మహబూబాబాద్ అగ్రికల్చర్, మే 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని మానుకోట పశు వైద్యశాలకు శాశ్వత వైద్యుడు లేకపోవడంతో.. అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే పశువైద్యశాలకు శాశ్వత వైద్యుడిని నియమించాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలో ప్రజాసంఘాల



జీఎంపీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న బొల్లం అశోక్

కార్యాలయంలో శనివారం పట్టణ సొసైటీ అధ్యక్షుడు మల్లేష్ అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పశువైద్యశాలకు శాశ్వత వైద్యసిబ్బంది లేకపోయినప్పటికి అధికారులు ఎవరుపట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. వైద్యులు లేకపోవడంతో ప్రైవేట్ పశువైద్యశాలకు తీసుకువెళ్లడం వల్ల వేలాది రూపాయల నష్టం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. గొర్రెలకు, మేకలకు రెండేళ్లుగా నట్టల మందు సరఫరా చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే మందులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల, మేకల సహకారం సంఘం ఎన్నికలు ప్రభుత్వం వెంటనే జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య, దూదిమెట్ల మోహన్‌రావు పాల్గొన్నారు.

పట్టణ నూతన కమిటీ ఎన్నిక..

జీఎంపీఎస్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మల్లేష్, అధ్యక్షుడిగా గంద్రకోటి కుమార్, ప్రధాన కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షులుగా లింగయ్య, రాములు, మురళి, సహాయ కార్యదర్శిగా దేవరబోయిన శ్రీను, ఎర్ర శ్రీను, రేఖ నవీన్, ఎడ్ల శ్రీను, గౌరవ సలహాదారులుగా దేవేందర్‌లను ఎన్నుకున్నారు.

అభివృద్ధికి అటవీశాఖ సహకరించాలి

● రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

మహబూబాబాద్, మే24 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖతో కలిసి ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, అటవీశాఖ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్ పనులకు అటవీశాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ వంటి నగరాల్లో స్కైవేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని చెప్పారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా కొన్ని జిల్లాల్లో సింగిల్ రోడ్లు కూడా రావడం లేదని పేర్కొన్నారు. రహదారి సౌకర్యం లేకపోతే ఆ ప్రాంతాలు అభివృద్ధి ఎలా సాధిస్తాయన్నారు. అడవి, ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగకపోతే అంతరాలు పెరుగుతాయన్నారు. వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని


వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

కాపాడవచ్చని తెలిపారు. ములుగు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించాలని, మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండలం నుంచి దుబ్బతండాకు వెళ్లేందుకు రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పనులకు సంబంధించిన ప్రతిపాదనలతో మ్యూడ్రోజుల్లో నివేదికలు తయారు చేసి ఇవ్వాలన్నారు. అదే విధంగా పనులకు సంబంధించిన టెండర్లు ఇవ్వాలని, ఇచ్చిన టెండర్ల కాల వ్యవధి పూర్తయితే రీటెండర్లకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, కలెక్టరేట్ సూపరింటెంట్ మదన్‌మోహన్ పాల్గొన్నారు.

లంబాడీల జనాభాను బహిర్గతం చేయాలి

నెల్లికుదురు సెంటర్, మే24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో లంబాడీల జనాభాను బహిర్గతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు భూక్య రాజేష్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఐఎంఏ హాల్ వద్ద శనివారం చలో ఖమ్మం వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 8న నిర్వహించే చలో ఖమ్మం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, బాలాజీనాయక్, కుషల్‌నాయక్, భూక్య బాలాజీ నాయక్, కేలోతు మల్సూర్, హత్తిరాం, జైల్‌సింగ్, బాలు, లక్కీ, బుల్లి, పద్మ, సుశీల, అనిత పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన

బయ్యారం, మే 24 (ఆంధ్రజ్యోతి) : గంధంపల్లి కొత్తపేటలో నిర్మాణం చేపట్టే మిని ట్యాంక్ బండ్ నిర్మాణానికి ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ఊరకుంట చెరువు వద్ద రూ.10 లక్షలతో చేపట్టే ట్యాంక్ బండ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. జేసీబీ నడిపి చెరువులోని మట్టి పనులు ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో రూ. 2.42 కోట్లతో నిర్మించే వసతి గృహం మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బయ్యారం పీఏసీఎస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్‌నాయక్, గోపాల్, రాంమూర్తి, అన్నపూర్ణ, సురేష్, వెంకట్రామయ్య, శివ, రవి, శ్రీను, రాజు, రామయ్య, దుర్గారావు, పుల్లన్న, బాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మహబూబాబాద్ క్రైం, మే 24(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ పట్టణ శివారు సాలార్‌తండాలో జరిగింది. బాధితుడు పాల్తీయ వీరన్నకు ఉన్న పాడి గేదెను రోజువారి మిదిరిగానే శనివారం ఉదయం మేతకు వదిలినట్లు తెలిపారు. ఈ క్రమంలో తండా శివారులో ప్రమాదావశాత్తు 11 కేవీ విద్యుత్ వైరు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

గార్ల, మే 24 (ఆంధ్రజ్యోతి) : రైతులు రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల సూచించారు. శనివారం గార్లలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏఈవో రాజు, ఏవో కావటి రామారావు, ఏఈవోలు రాజ్యలక్ష్మి, పూజిత, కిరణ్ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

మహబూబాబాద్ క్రైం, మే 24 (ఆంధ్రజ్యోతి) : మానుకోట పట్టణంలో ద్విచక్రవాహనాల చోరీ కేసులో ఇద్దరు నిందితులకు సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒకరికి జరిమానా రూ. 10 వేలు, మరొకరికి రూ. రెండు కేసుల్లో రూ 30 వేలు జరిమాన విధిస్తూ శనివారం జిల్లా జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిమురారి తీర్పు ఇచ్చినట్లు కోర్టు హెడ్ కానిస్టేబుల్ సంపత్‌రెడ్డి తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.మహబూబాబాద్ పట్టణానికి చెందిన భూక్య రవికుమార్ 2024 నవంబర్ 28వ తేదీన రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో తనకున్న ద్విచక్రవాహనంను పార్కింగ్ చేశాడు. మరునటి రోజు 29న బైక్ తీసుకోవడానికి వెళ్లితే కనిపించకపోవడంతో డిసెంబర్ 17న బాధితుడు రవికుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి ఎస్సై భీమారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం, వంగపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రాజు గీసుకొండ వాహనాల తనిఖీలో దొరకడంతో ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకున్నారు.

● మరో కేసులో జిల్లా కేంద్రంలోని సికార్‌ఖాన్‌గడ్డకు చెందిన కొలాన వెంకటేష్ 2024 అక్టోబర్ 17న తనకున్న ద్విచక్రవాహనంను ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. సాయంత్రం వచ్చి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో అదే రోజు బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. గార్ల ఎస్సీ కాలనీకి చెందిన చింత మహేష్ ద్విచక్రవాహనంను అపహరించినట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించి రివకరీ చేశారు.

● అలాగే మరో కేసులో మహబూబాబాద్ పట్టణంలోని రెడ్డీ బజారులో 2024 అక్టోబర్ 16న దార శేఖర్ ఇంటి ఎదుట తన ద్విచక్రవాహనం మాయమైంది. బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా గార్లకు చెందిన చింత అశోక్ దొంగిలించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

బైక్‌ను రికవరీ చేసిన అనంతరం టౌన్ సీఐ దేవేందర్ కోర్టులో దాఖలు చేసిన చార్జీషీట్ ఆధారంగా విచారణ చేసిన జిల్లా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిమురారి నిందితులు కొలిపాక రాజు సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 10 వేలు జరిమానా విధించారు. మరో నిందితుడు చింత అశోక్‌కు యాడాది జైలు శిక్షతో పాటు రెండు చేసుల్లో రూ. 15 వేలు చొప్పున రూ. 30 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసు విచారణలో బాధ్యత తీసుకున్న సీడీవోలు సంపత్‌రెడ్డి, రాంబాబులను సీఐ దేవేందర్ అభినందించారు.

అనారోగ్యంతో ప్రముఖ వ్యాపారి
రామ్‌కిషన్ ఝూవర్ మృతి



మహబూబాబాద్ టౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ పట్టణంలో ప్రముఖ వ్యాపారి రామ్‌కిషన్ ఝూవర్ (84) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగృహంలో కన్నుమూశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే భూక్యమురళీనాయక్, మునిసిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ సర్పంచ్ మల్లిరెడ్డి సుధా అర్జున్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు రామగోని రాజు, చలమల నారాయణ, ఎడ్ల రమేష్, పద్మం ప్రవీన్, గోనె శ్యాం, సిరిపురం వీరన్న, సాయి, వైద్యులు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు మానుకోటలో ప్రముఖ వ్యాపారీ రామ్‌కిషన్ ఝూవర్ మృతదేహంపై పుష్పగుచ్చాలుంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు సతీష్‌గౌడ్

టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

గూడూరు, మే 24 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం గూడూరు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్‌ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గూడూరు ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహేష్‌కుమార్‌గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కుల గణనపై అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

క్రైం న్యూస్

క్రెడిట్ కార్డు ద్వారా కమీషన్ ఇప్పిస్తానని బురిడీ

● రూ.1.31 లక్షలు మోసపోయిన ఆటోడ్రైవర్

మహబూబాబాద్ రూరల్, మే24 (ఆంధ్రజ్యోతి) : క్రెడిట్ కార్డు ద్వారా కమీషన్ ఇప్పిస్తానని చెప్పడంతో మహబూబాబాద్ పట్టణ శివారు గాంధీపురంకు చెందిన ఆటో డ్రైవర్ షేక్.జిలానీ రూ.1.31 లక్షలు మోసపోయినట్లు రూరల్ ఎస్సై దీపికరెడ్డి శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. గాంధీపురంకు చెందిన షేక్.జిలానీ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్నిపోషించుకుంటున్నట్లు చెప్పారు. ఈనెల 5వ తేదీన ఓ గుర్తు తెలియని వ్యక్తి కలిసి నీకు క్రెడిట్ కార్డు ఇప్పించి పెద్దమొత్తంలో కమీషన్ ఇస్తానని నమ్మబలికి ముందుగా రూ.1.31 లక్షలు కొట్టాలని చెప్పాడు. ఇది నమ్మిన షేక్.జిలానీ రూ.1.31 లక్షలు ఫోన్‌పే ద్వారా చెల్లించాడు. ఆ తర్వాత నుంచి జిలానీ ఫోన్‌పే కొట్టిన నెంబర్ స్పందించకపోవడంతో తానుమోసపోయినట్లుగా గ్రహించి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

గూడూరు, మే 24 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపురం గ్రామానికి చెందిన మట్టపల్లి నవనీత్‌రావుపై శనివారం కేసు నమోదుచేసినట్లు గూడూరు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. కొల్లాపురం గ్రామానికి చెందిన మట్టపల్లి నవనీత్ రావు అదే గ్రామంలోని ఓ వివాహితకు రెండు సంవత్సరాలుగా ఫోన్ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ విషయాన్ని సదరు వివాహిత ఇంట్లో చెప్పుకోలేక మానసికంగా ఇబ్బందులు పడుతూ.. తట్టుకోలేని పరిస్థితుల్లో ఈ నెల 17న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. వివాహిత ఆత్మహత్య చేసుకోగల కారణాలను కుటుంబసభ్యులకు తెలిపింది. దీంతో కుటుంబసభ్యులు గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాడి కేసులో నలుగురిపై కేసు..

కొల్లాపురం గ్రామానికి చెందిన మట్టపల్లి నవనీత్‌రావుపై దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు. నవనీతరావు అదే గ్రామంలో ట్రాక్టర్ దున్నిన డబ్బులు తీసుకుందామని వెళ్లి వస్తుండగా నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన ఓ వివాహిత పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసిందని అడ్డగించి నవనీత్‌రావుపై వివాహిత బంధువులు నీలం రమేష్, నీలం సైదులు, నీలం సతీష్, గుడిసె సంతోష్‌లు దాడి చేశారు. ఈ ఘటనలో నవనీత్‌రావు తీవ్రంగా గాయపడడంతో అతన్ని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. నవనీత్‌రావు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుక్కకాటుతో బాలునికి గాయాలు


గాయపడిన మునీర్

కేసముద్రం, మే 24 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం స్టేషన్ కిష్టాపురం వీధికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ కుమారుడు మునీర్‌అహ్మద్ మస్జీద్‌లో శుక్రవారం రాత్రి నమాజ్ చేసుకొని బయటకు రాగా కుక్క కరవడంతో గాయపడ్డాడు. అదే రాత్రి ప్రైవేటు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించాడు. శనివారం ఉదయం ఆ బాలున్ని స్థానిక పీహెచ్‌సీకి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అప్పటికే మరో నలుగురు కుక్కకాటు చికిత్సకు వచ్చినట్లు ఇస్మాయిల్ తెలిపాడు. వీధుల్లో కుక్కలను నివారించాలని కోరాడు.

ధాన్యం లారీ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు


ఏకలవ్య గురుకులం వద్ద బోల్తాపడిన ధాన్యం లారీ

కురవి, మే 24 (ఆంధ్రజ్యోతి) : కురవి మండల కేంద్ర శివారులోని ఏకలవ్య గురుకులం వద్ద మూలమలుపులో ధాన్యం లారీ బోల్తా పడింది. కురవి పీఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. సీరోలు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి లారీ ధాన్యం నింపుకుని కేసముద్రంకు వెళ్తుంది. ఈ క్రమంలో మూలమలుపులో లారీ అదుపుతప్పి బోల్తాపడింది. లారీలోని ధాన్యం బస్తాలు కిందపడిపోగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. తలకు గాయాలైన డ్రైవర్ రోశయ్యను మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

జవాన్ అజార్‌కు ఘన సన్మానం


అజార్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

మహబూబాబాద్ టౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న బయ్యారం ముస్తాఫానగర్‌కు చెందిన వీరజవాన్ షేక్ అజార్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ప్రకాశ్ ఎలక్ట్రికల్ యాజమాని నాళ్ల వీరన్న నేతృత్వంలో జవాన్ అజార్‌ను శాలువాలతో సత్కరించి మెమొంటోను బహూకరించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని ఉగ్రవాదులపై యుద్ధం చేసిన అజార్ మన ప్రాంతం వారు కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కొండ్లె సూరయ్య, శ్రీరాం ప్రసాద్, జంగాల సదాశివుడు, రాము, సందీప్, గుండెల రాజు పాల్గొన్నారు.

జాతీయ రహదారి విస్తరణకు సర్వే

డోర్నకల్, మే 24 (ఆంధ్రజ్యోతి) : మానుకోట నుంచి కోదాడ వరకు నూతనంగా నిర్మించనున్న బ్రౌన్‌ఫీల్డ్ జాతీయ రహదారి 365/ఎ విస్తరణ పనులకు శనివారం జీఎస్ఆర్‌సీ సంస్థ సిబ్బంది ముల్కలపల్లి-మన్నెగూడెం వద్ద సర్వే నిర్వహించారు. జీఎస్ఆర్‌సీ సంస్థ ఈ సర్వేను చేపట్టింది. ప్రస్తుతం ఉన్న రహదారిని నాలుగు లైన్‌ల రహదారిగా మార్చనున్నందున సర్వే చేపట్టినట్లు సంబంధిత కన్సల్టెన్సీ సిబ్బంది తెలిపారు.

గిరిజన లంబాడీల న్యాయవాదుల సంఘం నూతన కమిటీ ఎన్నిక


మోహన్ అధ్యక్షుడు

మహబూబాబాద్ రూరల్, మే 24 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కోర్టులో గిరిజన, లంబాడీల న్యాయవాదుల సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా బానోత్ లాలునాయక్, ఉపాధ్యక్షులుగా బానోత్ బాలాజీ, కోశాధికారిగా మున్నానాయక్, మహిళ కార్యదర్శిగా గుగులోతు సునీత, సంయుక్త కార్యదర్శిగా బాదావత్ చక్రవర్తిలను ఎన్నుకున్నారు. న్యాయవాదులు సుమన్, సురేష్, మోహన్ చంద్, నాగేశ్వర్‌రావు, సతీష్, గుషాల్, ప్రవీన్‌లు పాల్గొన్నారు.

పాలిసెట్ ఎంబైపీసీ ఫలితాల్లో..
జిల్లా విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే24 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13న మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గంజి వెంకటనారాయణ-జ్యోతిల కుమార్తె లక్ష్మితనుజ పాలిసెట్ పరీక్ష రాసి ఎంబైపీసీ విభాగంలో 120 మార్కులకు గాను 113 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 54వ ర్యాంకు సాధించింది. పట్టణ కేంద్రానికి చెందిన జక్కుల ఉపేందర్-కృష్ణవేణిల కుమారుడు షన్ముక్ 120 మార్కులకు గాను 114 మార్కులతో రాష్ట్రస్థాయిలో 75వ ర్యాంకు సాధించాడు. బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పరిధిలోని భూక్య శంకర్-అరుణల కుమారుడు చరణ్‌తేజ్ 120 మార్కులకు గాను 109 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 197వ ర్యాంకు సాధించాడు. పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ నేత ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు..

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

కురవి, మే 24 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోతు నెహ్రూనాయక్ నిరుపేద భూక్య మంగీలాల్ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ఆరోపించారు. లింగ్యతండా (బీ)లో శనివారం ఘర్షణ చోటు చేసుకుంటున్న ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగీలాల్ తన ఇంటి స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు పాత ఇంటిని కూల్చాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగీలాల్ ఇంటి స్థలం తనకు వస్తుకు కలిసి వస్తుందని, ఇంటి నిర్మాణాన్ని నెహ్రూనాయక్ అడ్డుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో ఉందని, నిరుపేద మంగీలాల్ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వెల్లడించారు. మంగీలాల్ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చీకటి మహేష్, భూక్య కిషన్, బుడిగే భద్రసేన, పల్లె సందీప్, కోడి రామకృష్ణ, జాటోతు వీరన్న పాల్గొన్నారు.

జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి

తొర్రూరు, మే 24 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ సిబ్బంది వేసవిలో తగు జాగ్రత్తలతో విధులు నిర్వర్తించాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. శనివారం బస్టాండ్‌లో సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేసి ఆమె మాట్లాడారు. వేసవి, పెళ్లిళ్ల, శుభకార్యాల సీజన్ కావడంతో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఎండ దెబ్బ తగలకుండా మజ్జిగ, బటర్ మిల్క్ సంస్థ అందిస్తుందని, కాళేశ్వరం విధులు నిర్వహిస్తున్న వారికి అదనపు విధుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

● కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి

కొత్తగూడ, మే 24 (ఆంధ్రజ్యోతి) : రైతులు వ్యవసాయంలో మూసపద్ధతులు పాటించకుండా నూతన వ్యవసాయ పద్ధతులు అనుసరించి ఖర్చులు తగ్గించి అధిక దిగుబడి పొందాలని కేవీకే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి సూచించారు. కొత్తగూడలోని రైతు వేదికలో శనివారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాలతి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడాలని, అవసరం మేరకే పురుగుల మందు పిచికారి చేయాలన్నారు. సాగునీటిని ఆదాచేసుకోవాలని, పంటమార్పిడి చేయాలన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరస్థుల ఉచ్చులో పడొద్దు

సీఐ రాజ్‌కుమార్ గౌడ్

మరిపెడ, మే 24 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు ఎవరు కూడా సైబర్ నేరస్థుల ఉచ్చులో పడొద్దని సీఐ రాజ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మునిసిపల్ కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. సైబర్ నేరస్థుల వలలో చిక్కుకుని డబ్బులు నష్టపోవద్దని, ఆన్లైన్ బెట్టింగ్‌లతో ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దన్నారు. యాప్‌లను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సంతోష్, అంజమ్మ, రిసోర్స్ పర్సన్స్ లింగాల మహేష్‌గౌడ్, దొమల లింగయ్య, యాదగిరి, వెంకన్న శ్రీను, మంగు, మంగీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన

నర్సింహులపేట, మే 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముంగిమడుగు గ్రామంలోఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద శనివారం పలువురు రైతులు ఆందోళన చేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజుల కిందట రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని కాంటాలు నిర్వహించకుండా నిర్వాహకులు కాలయాపన చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యంతో ఇటీవల కురిసిన వర్షానికి పూర్తిగా తడిశాయి. కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం మ్యాచ్యుర్ వచ్చినా కాంటాలు నిర్వహించకుండా ఇబ్బంది పెడుతున్నారు ఈ క్రమంలో వర్షానికి తడిసిన ధాన్యం చూపుతూ కన్నీరు పెట్టారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పెద్దనాగారం శ్రీశ్రీ ఆగ్రో రైస్ మిల్లులోని వే బ్రిడ్జీ కాంటాలో తూకంలో తేడాలు ఉన్నాయని మరి కొందరు రైతులు మిల్లు ఎదుట ఆందోళన నిర్వహించి, యజమానికి నిలదీశారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదులు, వెంకన్న, నరేష్, బాలు, వీరన్న ఉన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట

చిన్నగూడూరు, మే 24 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ అధికారులు శనివారం మండల వ్యాప్తంగా పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఉగ్గంపల్లి, చిన్నగూడూరు, మంగొరిగూడెంలో మండల విద్యుత్‌శాఖ ఏఈ నవ్య పర్యటించి, మోటారు కెపాసిటర్ల ఉపయోగించడం వల్ల ఉపయోగాలను వివరించి, విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. లో వోల్టేజ్ నిర్మూలించడానికి 100కేవీ, 63కేవీ, 25కేవీ ఒక్కొక్కటి రెండు చొప్పున, ఒక 15కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ జహీర్‌పాష, మోతీలాల్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

● కోతి అడ్డుగా రావడంతో అదుపు తప్పిన ద్విచక్రవాహనం

కొత్తగూడ, మే 24 (ఆంధ్రజ్యోతి) : కోతి రోడ్డుకు అడ్డుగా రావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామానికి చెందిన కుంజ సాంబయ్య, పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన వాసం నాగయ్య ఇద్దరు కంబాలపల్లికి వెళుతుండగా గుంజేడు శివారులో రోడ్డుపైకి అకస్మాత్తుగా కోతి అడ్డుగా రావడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పి ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. ఇద్దరికి గాయాలు కావడంతో 108లో ఆస్పత్రికి తరలించారు.

నైపుణ్యాలను పెంచాలి

● ఎంఈవో బుదారపు శ్రీనివాస్

పెద్దవంగర, మే 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో నైపుణ్యాలను పెంచేలా బోధన సాగాలని ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యబోధన పటిష్టం చేయడం, ముఖ్యంగా తెలుగు, ఇంగ్లిష్, మాథ్స్, ఈవీఎస్ సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్పీలు మధుసూదన్‌రెడ్డి, హరిసింగ్, సత్యనారాయణ, కవిరాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, యాకుబ్‌పాషా, ఉపాధ్యాయులు, సీఆర్పీలు నిరంజన్, సంతోష్, రమాదేవి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.